# చంద్రమ్మ స్వయంవరం

**జి. నరసింహశర్మ**

సందెచీకట్లు నలుమూలలనుంచి కమ్ముకొస్తున్నాయి. చెట్లమీద పక్షుల కిలకిలారావాలు చెలరేగుతున్నాయి. రైతు జనం ఎక్కడివారక్కడ పొలాలనుండి మెల్లగా పదాలు పాడుకుంటూ యిండ్లకు చేరుకుంటున్నారు.

గ్రామపంచాయతీబోర్డు బంట్రోతు నిచ్చెన బుజంమీదేసుకుని ఓచేత్తో కిరసనాయిలుడబ్బా పట్టుకుని తనపని ఆ గ్రామంలోనున్న ఒక్కొక్క దీపస్తంభం దగ్గిర నెరవేర్చుకుంటూ వచ్చేస్తున్నాడు.

ఆ సమయంలో, ఆవూరి చెరువులోంచి వయ్యారంగా బిందె నెత్తిమీద పెట్టుకుని, ఒక చేతిని ఎందుకేనా మంచిదన్నట్లు బిందె కానించి రెండో చేతిని విసురుగా వూపుకుంటూ చంద్రమ్మ వస్తున్నది.

చెరువుపక్క జొన్నచేను వేయించిన కోమటిగారి మల్లెపొదగ్గరకొచ్చేసరికి మలుపు దగ్గరున్న [illegible] పక్కనుంచి ఎవరో వచ్చి ఆమె చెయ్యిపట్టుకున్నారు.

దాంతో ఆమె చివ్వున కేకవేసి రివ్వున చెయ్యిగుంజి విడిపించుకొని ఆ చేత్తోనే తన చెయ్యిపట్టుకున్న వాడిచెంప చెళ్ళుమనిపించింది.

ఆమె చెయ్యిపట్టుకున్న దొంగ పోలయ్యమామ కొడుకు నరిసిగాడే "ఏరా? నీకొచ్చిందా పోగాలం! వూళ్లో తిన్నగా బతకవలసినవాడివి లేకేటి నీ సుఖాన్ని? చేతనయితే చెంపకట్టి చెయ్యట్టుకో అంతేకాని ఒంటరిగిదాన్ని చెరువుకొస్తే చెంగాటు నుంచొచ్చి చెయ్యట్టుకుంటావా? దొంగ సచ్చినోడా!" అంది చంద్రమ్మ ముక్కు తిప్పుకోకుండా. "ఓయబ్బో! ఎంకోపం పొడుసుకొచ్చిందే నీకు?" అన్నాడు నరిసిగాడు.

"మా అమ్మమ్మతో చెప్పి నీసక్క లిరగదన్నిత్తా సూడు" అని పయిటకొంగు నడుం చుట్టూ చుట్టి నడిచిపోయింది.

"ఓలె లే! నీలాంటోళ్ళని శానామందిని సూసినోళ్లే!" అంటూ తలపాగా చుట్టిన తువాలు గులిపి బుజంమీదేసుకుంటూ, పోబోయాడు నరిసిగాడు.

"అదే! అదే! సూసినావు కొంబట్టే నా సత్తువ సూడ్తువుగాని ఓరందగాటి దగుకున్న చేటి ఈ చంద్రమ్మ? మరిడమ్మ మనవరాలి జాగ్రత్తగా మసులుకో" అంటూ వాడేసు చేరి లెక్కచెయ్యకుండా అక్కడనుంచి యింటివేపు వెళ్ళిపోయింది.

అది వెళ్లిపోయిన దారివేపు కనుమాపు మేరవరకు చూసి చిన్ననవ్వు నవ్వుకుంటూ తనదారిని తను పోయేడు నరిసిగాడు.

*  *  *

చంద్రమ్మ వెళ్ళి వాళ్ళమ్మమ్మ మరిడమ్మతో జరిగినసంగతంతా చెప్పింది. దాంతో మరిడమ్మ తోకతొక్కిన తాచులాగ లేచి "నామనవరాలి ఒంటమీద చెయ్యెయ్యగల మగాడెవడున్నాడు? ఆ నరిసిగాడి మక్కెలిరగదన్నిస్తాను, సూసుకో ఈ మరిడమ్మ తడాఖా!" అంటూ శివమెత్తినట్లాడ్డం మొదలెట్టింది మరిడమ్మ.

అప్పుడు చంద్రమ్మ మెల్లిగా వాళ్ళమ్మమ్మను శాంతపర్చి "అది కాదే? అంత ఒళ్ళు లేని పేముంటే పెళ్ళిచేసుకుని ఏలుకుంటే నేనుమాత్రం ఒద్దన్నానేటి? అంతేకాని చెరువు కెళ్ళినపుడు సాటునుంచొచ్చి చెయ్యట్టుకుంటే సిగ్గయ్యనేటిమరి అందుకలా కొట్టేనుకాని" అంది మనస్సులో వాడిమీదున్న ప్రేమకనబరుస్తూ, ఆ మాటల్లో వాణ్ణి అప్పుడు కొట్టినందుకు విచారం కూడా వ్యక్తంచేసిందామె.

"పెళ్ళిమాట తరవాతసూద్దాం కాని ఆడు సేసిందిమాత్రం తప్పు. చెరువుకెళ్ళిన ఆడపిల్ల చెయ్యట్టుకుంటాడా," అంటూ మొదలు పెట్టి చంద్రమ్మను తీసుకుని పక్కవీధిలోవున్న పంచాయతీబోర్డు ప్రెసిడెంటుగారి యింటికెళ్ళింది.

జరిగిన సంగతంతా విన్న ప్రెసిడెంటు పోలయ్యని, నరిసిగాడిని వెంటనే రమ్మని కబురంపేడు.

అప్పుడు చంద్రమ్మ ప్రెసిడెంటుగారితో "అదికాదయ్యగోరూ? అంత వల్లమాలిన పేముంటే చేతనయితే చెంగుకట్టి చెయ్యట్టుకోమనండి," అంది.

ఆ మాటలు విన్న ప్రెసిడెంటుకి నవ్వు వచ్చింది. "అయితే నీకు వాణ్ణి పెళ్ళిచేసుకోడం యిష్టమేనన్నమాట చూశావా మరిడమ్మా! నీ మనవరాలు స్వయంవరం పెళ్ళి చేసుకుంటున్నది" అన్నాడు.

"ఎట బాబూ! ఎలాకోళం," అని ముసిముసి నవ్వులు నవ్వింది చంద్రమ్మ. మరిడమ్మ ప్రేమగా ఆమె తల నిమిరింది.

ఇంతలో నరిసిగాడు, పోలయ్య ప్రెసిడెంటుగారి బంట్రోతు వెనకాతల "ఏం గొడవ జరుగుతుందో" అన్న భయంతో వచ్చారు.

వస్తూనే "దణ్ణాలయ్యగోరూ" అన్నారిద్దరూ ఒక్కసారి.

"ఏంరా? నరిసిగా! నువ్వు చేసిన పనేమైనా బాగుందిరా?" అని గట్టిగా అడిగేడు ప్రెసిడెంటు.

"అది కాదు బాబూ," అని భయంచేత వణుకుతున్న గొంతుకతో ఏదో చెప్పబోయేడు.

"ఏమిటరా అది కాదు! అలా ఆడపిల్లల్ని అల్లరి పెడుతున్నావని పోలీసు రిపోర్టిస్తే జైల్లో వేసారని తెలిసిందా?" అని ఓ చిన్న లెక్చర్లా చెప్పుకెళ్తూవుంటే, పోలీసులన్న మాట వినేసరికి చంద్రమ్మ గుండె ఆగినంత పనయి, "నరిసగాడిమీద ఎందుకు అందరికీ చెప్పేను? ఎలాగూ వాడు చెయ్యట్టుకున్నందుకు చెంపదెబ్బ కొట్టేనుకదా" అని మనస్సులో తన్ను తను తిట్టుకుంది.

"ఏదో దొరగోరు! కనికరించండి తెలియక తప్పు సేశాడు ఇంకెప్పుడూ యిలా జరగకుండా నే సూసుకుంటా," అని పోలయ్య ప్రెసిడెంటుగారిని బతిమాలుకున్నాడు.

"ఒరే నరిసిగా! నువ్వు చంద్రమ్మని పెళ్ళిచేసుకోవాలంటే అది ఓ చిన్న పరీక్ష పెట్టింది ఆ పరీక్షలో నెగ్గితేనే నిన్ను పెళ్ళి చేసుకుంటుంది, లేకపోతే నీపనంతే," అన్నాడు ప్రెసిడెంటు.

"ఏటా పరీక్ష బాబూ?" అన్నాడు ఆత్రుతగా నరిసిగాడు.

---

**జోక్సూత్రం**

తండ్రి: "ఒరే రాముా! 'అ' పక్కన సున్నా పెడితే ఏమవుతుందిరా?"

కొడుకు: "అం అవుతుంది నాన్నా"

తండ్రి: "ఒకటి పక్కన సున్నా పెడితే?"

కొడుకు: "ఒకటిం."

"ఏమీ లేదు. చెంగుకట్టి చెయ్యి పట్టుకో మంది!"

"అప్పుడే చెంపదెబ్బ కొట్టినప్పుడు ... అంది అయ్యగోరూ", అని అమాయకంగా అది కొట్టినట్టు బయల్పెట్టేశాడు నరిసిగాడు.

ఆమాట వినేసరికి చంద్రమ్మ గర్వంగానూ, జాణగానూ కూడా వాడివేపు చూసింది.

"సరేబాబూ! రేపు పున్నానికే దాని కుళ్ళో పుస్తెకడతాను. సూసుకోండి", అన్నాడు నరిసిగాడు.

"ఛీరి, సూద్దువు నేరా!" అంటూ తుర్రున పారిపోయింది చంద్రమ్మ.

"సూగువుగాని, సూగువుగాని నర్సిగాడి తడాఖా" అంటూ శెలవుపుచ్చుకొని వెళ్ళిపోయాడు నరిసిగాడు. ప్రెసిడెంటు నవ్వుకున్నాడు.

చెంగు కటడమంటే ఆమెకు తెలియకుండా ఆమె చీరకొంగుకి వాడిపైమీద కండువా కొంగుకటాలన్నమాట. అది ఎవరి దగ్గర సాధ్యమయినా అవచ్చుగాని చంద్రమ్మదగ్గర సాగదు ఆమెకి కొంచెం దూరంలో సూదిపడినా చప్పుడు పసికడ్తేస్తుంది అందుకే ఆ ఊరివారందరు దాన్ని పాముచెవుల్ది అంటారు.

* * *

నరిసిగాడికి ఏం తోచటంలేదు. పున్నం లోపున పుస్తె కడతానన్నాడు. ఏదోలా సాధించలేకపోతానా అన్న మొండి ధైర్యంతో వున్నా రోజులు గడిచిపోతూ వుంటే ఠెంగ హెచ్చుకాజొచ్చింది సాధించలేనేమో నని. ఇంక పున్నం పది రోజులే వుంది.

ఆ ఊళ్లో ప్రతీమాఘశుద్ధ ఏకాదశినాడు పార్వతమ్మ అనే ముత్తయిదువ పేరని పెద్ద పండుగ జరుగుతుంది. ఆ పండుక్కి చుట్టుపక్కల అయిదారు వూళ్లనుంచి కూడా జనం వస్తారు. ఆ దేవతకి మొక్కితే తలుచుకున్న కార్యాలన్నీ అవుతాయని ఆగ్రామస్తులందరికి ఒకనమ్మకం.

ఆవేళ పొద్దుట చంద్రమ్మలేచి నీళ్ళు పోసుకుని, నీలంరంగు పువ్వులచీర కట్టుకుని, ఎర్ర రవిక తొడుక్కుని కొప్పులో పువ్వులు తురుముకుని వయ్యారంగా ఒకచేత్తో పళ్ళు కొబ్బరికాయలు పెట్టిన పళ్ళెం, మరోచేత్తో వసంతంనింపిన చెంబు పట్టుకుని గుడికి బయలుదేరింది.

ఆమె ముఖంనిండా పచ్చగా పసుపు రాసుకుని నుదుటన రూపాయంత కుంకం బొట్టు పెట్టుకుని కాటుక కళ్ళనిండా పెట్టుకుని నరిసిగాడి కళ్ళకి కన్నులపండువుగా కనిపించింది.

ఆమె వాళ్ళింటిముందునుంచి వెళుతూ "ఇయ్యేళ ఏకాశి సుమా, పున్నం దగ్గిర పడిపోతున్నాది. జ్ఞాపకం పెట్టుకో, తెద్దేమో" అంది నరిసిగాడి నుద్దేశిస్తూ.



మర్రిచెట్టు పక్కనుంచి ఎవరోవచ్చి ఆమెచెయ్యి పట్టుకున్నారు.

ఆమాటన్నందుకు నరిసిగాడు బాధపడలేదుగాని, ఆమె తనకు దక్కదేమోనని మాత్రం బాధపడ్డాడు

ఆ సమయంలో అతని చెల్లెలు బంగారం వచ్చి "గుడికి రావేటన్నయ్యా?" అని అడిగింది

ఆమాట విన్న నరిసిగాడికి చటుక్కున ఆలోచనొకటి తట్టింది పెదవులమీద చిరునవ్వు మెరిసింది కనుబొమ్మలు మీదకిరెట్టించేడు చంద్రమ్మ తనకిదక్కినట్టే భావించుకుని మురిసిపోయేడు. బంగారం చెవిలో ఏదో చెప్పేడు ఆమె తలవూపింది ఇద్దరూ కదలిపోయేరు.

ఉదయం ఎనిమిది గంటలయింది. ఊరంతా కూడా వుడిగా వుంది. ఏ యింట చూసినా చుట్టాలతో నిండివుంది.

ఆ సమయంలో అమ్మవారి గుడి...

(55-వ పేజీ చూడండి

# ★ ఎఱ్ఱతేలు ★

(35 వ పేజీ తరువాయి)

దారాన్ని బిడుస్తూ తేలు తూములోంచి అవతలి వేపు కొస్తే చూడాలనుకుంటున్నాడు.

వెళ్ళగానే అతను ఓ ఘోర దృశ్యం చూశాడు. వసంత తలంటిపోసుకుని ఒదులుగా వేసుకున్న జెడమీద తేలు ఉంది! వసంత పాపం చూసుకోక తేలు బయటికి వస్తుందని తూములోకి చూస్తోంది.

'దొరికిందిరా దొంగ' అనుకున్నాడు. 'తేలేది?' అన్నాడు. వసంత ఉలిక్కిపడి ఆ దారాన్ని ఇవతలికి లాగింది. దారంకొసని తేలు లేదు. ఆశ్చర్యంతో అక్కడే, అలాగే ఉండిపోయింది వసంత.

రాజారావు తేలుని ఒకంట కనిపెడ్తూ, 'పారిపోయింది' అన్నాడు, కుర్రాడెవ్వో 'నీకు సున్నా వచ్చింది' అనే మేస్టారిలా. 'చింత మొహం' చేసుకుని ఇంట్లోకి నడిచి వెళ్ళిపోయింది వసంత. పిల్లలతో 'తేలుని వెతికించండ్రా. ఏ గోలు కిందో దూరి ఉంటుంది' అని గట్టిగా చెప్పి వసంతని ధీమాగా అనుసరించాడు రాజారావు. ఇప్పుడు వసంతకి తనని ఏమీ అనడానికి హక్కు లేదు. ఎందుకంటే, ఆమె గొప్పగా తన తేలుని ఎక్కడో జారవిడిచింది; అదీగా తేలు ఆమె జెడమీదే ఉంది. ఆమెని రక్షించాలని తను వచ్చాననప్పు

గదిదాటి వరండాలోకి వెళ్ళాక రాజారావుని చూసింది వసంత. "........?!" అని అడిగినట్లు చూసింది.

'నీ జెడమీద ఉంది తేలు. తీద్దామని,' శుభవార్త వెల్లడిచేశాడు.

ఆమె కంగారుపడబోతుంటే ఆపి, జాగ్రత్తగా కొండికి పైగా పట్టుకుని తేలుని తీసేశాడు రాజారావు. కుట్టడమూ చేతకాక, పారిపోవడమూ చేతకాక తేలు కంగారు పడుతోంది. అతన్ని కూర్చోమనడమూ చేతకాక, పొమ్మనడమూ ఇష్టంలేక వసంత చాలా ఇబ్బంది పడుతోంది.

"వసంతా! నే చెప్పేదంతా వింటావా లేక తేలుచేత మొహంనిండా కరిపించేసుకోనా? మొహం ఉండ్రంలా అయి, కుమిలి చచ్చిపోతాను," అన్నాడు రాజారావు. తేలు గింజుకుంటోంది.

వసంత నవ్వేసింది. తేలు కుడుతుంది కాని, కరవదని ఆమె విశ్వాసం. ఐనా వింటానని తల ఆడించింది.

'మా బామ్మ ఇంట్లో లేదుగా?'

'లేదు.'

'అయితే విను,' అన్నాడేకాని అతనికి ఎలా చెప్పాలో తెలీలేదు. 'నేను నిన్ను ప్రేమిస్తున్నాను' అని ముందే చెప్పేయడం నిద్రపోతున్న ప్రేయసిని రాళ్ళతో కొట్టి లేపినట్లుంటుందనుకున్నాడతను. అంచేత అక్కడున్న మంచంమీద కూర్చుని పిచ్చిగా ఆమె మొహంలోకి చూస్తూ ఉండిపోయాడు.

తనకి వారంరోజులు ఎంత తపించినా కనపడని మొహం! 'ఏం చెప్పాలీ, ఎలా చెప్పాలీ ..' ఏమీ తోచదు.

ఐదు నిమిషాలు. తేలు అతని వేలుని కుట్టి మరీ వెళ్ళాలనుకుంటోంది. రాజారావుకి తెలిసిపోయింది: తను వసంతకి ఏమీ చెప్పనక్కర్లేదు.

వారం రోజులూ పడ్డబాధని తల్చుకుంటూ, ప్రయత్నం లేకుండానే వచ్చిన ఏడుపు గొంతుతో 'ఈ వారం రోజులూ నన్నెంత ఏడిపించావో తెలుసా?' అన్నాడు.

"తెలుసు" టక్కున చెప్పేసింది వసంత.

"చాలు" అనుకున్నాడు రాజారావు; ఆమె చెయ్యికోసం తన ఎడం చెయ్యి చాపాడు. ఇంగ్లీషు సినీమాలు బాగా చూసిన అమాయికత్వంచేత వసంత తన అరచేతిని ఎంతో అందంగా, వయ్యారంగా అందించింది "ఈ తేలు సాక్షిగా..." అంటూ ఆ అరచేతిని ముద్దు పెట్టుకున్నాడు, తనంటే తనకి నమ్మకం కుదిరిన రాజారావు. ★

# చంద్రమ్మ స్వయంవరం

(9-వ పేజీ తరువాయి)

నుంచి పెద్ద గుంపొకటి వూళ్ళోకి వస్తున్నది. ఆ గుంపు తిన్నగా ప్రెసిడెంటు గారింటి దగ్గరకొచ్చి ఆగింది. ప్రెసిడెంటు చుట్ట కాల్చుకుంటూ బయటకొచ్చి చూసి ఆశ్చర్యపడిపోయాడు.

నరిసిగాడి పైమీదున్న పెద్దాపురం కండువాకొస చంద్రమ్మ నీలంరంగు పువ్వుల చీర తాలూకు పయిటకొంగుకి ముడిపెట్టి వుంది. చంద్రమ్మ తలవంచుకుని వుంది. నరిసిగాడుమాత్రం అందరి వేపు సగర్వంగా చూస్తూ ఠీవిగా నిలబడ్డాడు.

"ఏమిటోయి నరిసిగా! స్వయంవరంలో గెల్చేవేంటి?" ప్రశ్నించేడు ప్రెసిడెంటు.

నరిసిగాడు ముసిముసి నవ్వులు నవ్వి ఒకసారి చంద్రమ్మవేపు దర్జాగా చూశాడు. ఇద్దరూ ప్రెసిడెంటుగారి కాళ్ళకు నమస్కారం చేశారు.

ఇద్దర్నీ ఆశీర్వదించి "యింక మీరెళ్ళండి! మీ అయ్యకి వాళ్ళకి నేను చెపుతాను" అన్నాడు ప్రెసిడెంటు.

ఇంటికివెళ్ళి చంద్రమ్మ మరిడమ్మకు జరిగిన సంగతంతా చెప్పింది. మరిడమ్మ ఆమె దగ్గరున్న నరిసిగాడి కండువా తీసుకుని పోలయ్య దగ్గరకెళ్ళి పెళ్ళి ముహూర్తం నిర్ణయించుకుని వచ్చింది.

మరికొన్ని రోజులకు పెళ్ళయిపోయింది.

* * *

పొలాలు కోతలు పట్టేరు. నరిసిగాడికి యింటికి రావడానికి కూడా తీరుబాటు చిక్కడం లేదు. చంద్రమ్మ అన్నం పట్టుకుని పొలమెళ్ళింది. పెద్దబుగతగారి తోటలోంచి అవతలికెళ్ళేసరికి పెద్దబాదం చెట్టు పక్కనుంచి ఎవరో వచ్చి ఆమె చెయ్యిపట్టుకున్నారు.

ఆమె గతుక్కుమంది. ఎవరా అని చూసేసరికి నరిసిగాడు!

"నువ్వేనా? గుండె గతుక్కుమన్నాది" అంది చంద్రమ్మ చెట్టునీడని కూర్చుంటూ.

"అవును నువ్వన్న మాటలు మర్చిపోనావేటి? చేతనయితే దొంగకటి చెయ్యట్టుకోనున్నావుగా? ఎలాగయితేనేం దొంగకట్టేను కదూ?" అన్నాడు గర్వంగా.

"ఆ రోజు సంబరం సందట్లో వుండిపోనాను. కాని లేకపోతే రెండో చెంపకూడ దెబ్బనేది" అంది పాతదెబ్బ జ్ఞాపకంచేస్తూ.

"దెబ్బకొట్టుంటే నాకు బగులు మా బంగారానికి తగుల్ను" అన్నాడు మెల్లిగా.

"నిన్ను కొడితే దానికి తగల్డమేంటి" అంది అసలు జరిగిన మోసం అర్థంచేసుకోలేక చంద్రమ్మ.

"అదితే యిప్పుడు సెప్పినా ఫరవాలేదు. అసలా సెంగుకట్టింది సేనుకాదు. నూళ్ళో బంగారం దొంగతనంగా కట్టింది. బయటికొచ్చేక నేను వెనకనుంచొచ్చి నువ్వు దాంతో మాట్లాడుతూ వుంటే పైమీదేసుకున్నా"నన్నాడు జరిగినదంతా వెల్లడిస్తూ.

'ఆఁ!' అని అన్నంపట్టుకుని అలాగేవుండిపోయింది చంద్రమ్మ!. ★

**విదేశీ సహాయం**

వైద్యశాస్త్రవేత్త ఆర్థికశాస్త్రవేత్తతో:

"ఈ ఇన్ ఫ్లూ యెంజా-మనకి అమెరికానుంచి దిగుమతి అయిందండి."

ఆర్థికశాస్త్రవేత్త: "చచ్చాం. దీనికి ఫారిన్ ఎక్స్ఛేంజి నష్టం మరెంతో?"